


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704



**శివసూర్య విలేకర్లు కావలెను**

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జులు & మండల విలేకర్లు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 316 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 22 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఢిల్లీలో హైటెన్షన్..

### ప్రధాని ఇంటి ముందు రాహుల్, ప్రియాంక ధర్నా



పార్లమెంట్ నుంచి ప్రధాని ఇంటికి పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ నేతలు

ప్రధాని నివాసం ముట్టడికి యత్నం

అడ్డుకున్న పోలీసులు

ప్రధాని నివాసం ముందు బైఠాయించిన కాంగ్రెస్ అగ్రనేతలు

## కేంద్రమంత్రికి రాజీనామా లేఖ రాయడం రాదేమో!



**- మహువా మొయిత్రా ఎద్దేవా**

నీట్ వివాదంపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై మహువా మొయిత్రా ఆగ్రహం

రాజీనామా లేఖ రాయడం రాదేమోనని ఎక్స్‌లో ఎద్దేవా

ఢిల్లీ,: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బహుశా రాజీనామా లేఖ రాయడం కూడా తెలియదేమోనంటూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)

## మళ్లీ ఢిల్లీ బాట పట్టిన రైతులు..

### శంభూ సరిహద్దులో అడ్డుకున్న పోలీసులు



ఢిల్లీ,: ఇప్పటికే కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు, ఆందోళనలతో దేశ రాజధాని ఢిల్లీలో హైఅలర్ట్ కొనసాగుతోంది. ఈ తరుణంలో పంజాబ్ నుంచి వందలాది మంది రైతులు ఢిల్లీ దిశగా రావడం కలకలం రేకెత్తించింది. దీంతో వారిని నగర సరిహద్దుల్లో శంభూ వద్ద హర్యానా పోలీసులు అడ్డుకున్నారు.



### ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి



హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో

## ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దు: కవిత

- కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది..
- ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందత
- హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు
- 1969 ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కూడా ఇందులో చేర్చాలని గుర్తింపు కమిటీకి స్పష్టం
- గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు



హైదరాబాద్,: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి అందజేశారు. మంగళవారం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి కార్యాలయంలో ఉద్యమకారుల ఎంపిక కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగిన తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటం, గౌరవించటం కోసం కమిటీ ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు.

## విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ

పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన

పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్

నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ

ఢిల్లీ,: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని






### నీట్ లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరం: రఘునందన్ రావు

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై సీబీఐ దర్యాప్తు వేగంగా జరుగుతోందన్న రఘునందన్ రావు

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు



విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్

ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య

విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు

విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత

ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

### సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స



యలమంచిలి నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం



అమరావతి,: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలోభాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## 'బట్టలు పెట్టి పట్టాలిస్తా'..

### మంగళగిరిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్




మంగళగిరిలో ఇచ్చిన ప్రధాన హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్

'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమికి శాశ్వత హక్కులు

మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న మంత్రి

డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి వేగవంతం అవుతుందన్న భరోసా

అమరావతి,: ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని నెరవేరుస్తూ, 'బట్టలు పెట్టి పట్టాలిస్తా' అన్న మాటను నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమం

### గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా: అంబటి రాంబాబు



- గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటి
- ఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణ
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న

# పరిశ్రమలకు గడువులోనే అన్ని అనుమతులు మంజూరు చేయాలి

పారిశ్రామిక పెట్టుబడులకు వేగవంతమైన అనుమతులే లక్ష్యం

పెండింగ్ పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం అవసరం

పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



లినంద్యాల,శివసూర్య,జూలై 21:జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను నిర్ణీత సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (ఎస్ఎల్ఏ) కాలపరిమితిలోనే మంజూరు చేస్తూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.




మంగళవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, భూ సమస్యలు, మైనింగ్ లీజులు, పర్యావరణ అనుమతులు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, వెబ్‌ల్యాండ్ నవీకరణలు, పర్యాటకాభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థలకు సంబంధించిన మైనింగ్, భూసేకరణ, భూ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, గ్రౌండ్‌వాటర్ ఎన్‌ఓసీ, రైల్వే సైడింగ్, అవుకు రిజర్వాయర్ నుంచి నీటి వినియోగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను సమీక్షించి, వాటి పరిష్కారానికి రెవెన్యూ, గనులు, భూగర్భ జలాలు తదితర శాఖలు సమన్వయంతో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన క్లియరెన్సులు, ఎన్‌ఓసీల కోసం దరఖాస్తు చేసుకునే పారిశ్రామికవేత్తలకు ప్రారంభ దశలోనే సరైన మార్గదర్శకాలు అందించి, సాంకేతిక లోపాల కారణంగా దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి సంస్థలకు సంబంధించిన మైనింగ్ లీజు ప్రాంతాల్లో ఉన్న డి-పట్టా, భూ వివాదాలను రెవెన్యూ, గనుల శాఖ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గత రెండేళ్లుగా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు జరగలేదని, కొత్తగా డి-పట్టాలు కేటాయించే పరిస్థితి లేదని తెలిపారు. వెబ్‌ల్యాండ్ రికార్డుల నవీకరణకు రెండు వారాల గడువు నిర్ణయిస్తూ, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో ఎంట్రీలను సరిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ భూసేకరణ, మ్యుటేషన్ పెండింగ్ కేసులు, అవార్డు ప్రతిపాదనలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల వినియోగానికి సంబంధించి ఎన్‌ఓసీ మంజూరులో నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల శాఖ నిర్దేశించిన ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదిక సమర్పించిన వెంటనే నిబంధనల మేరకు ఎన్‌ఓసీ ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ రెయిన్ సిమెంట్ ప్రతినిధులకు తెలిపారు.ఎంఎస్‌ఎంఈల కోసం ప్లాట్ల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న పారిశ్రామిక పార్కుల వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి, స్థానిక పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. శ్రీశైలం, సున్నిపెంట, పాణ్యం ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. సున్నిపెంటలో నాణ్యమైన హెల్త్ రిసార్టులు, హోటళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పాణ్యం వద్ద వే-సైడ్ ఎమినిటీస్ అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పచ్చర్ల జంగిల్ క్యాంప్, శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో టూరిజం షాపులు, కేఫ్‌లు, సావనీర్ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని టూరిజం అధికారులకు సూచించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో జెన్కో, సెయిల్, సెకి, గ్రీన్ రెన్యూవబుల్ ఎనర్జీ, హీరో గ్రూప్, ఇండోసోల్ తదితర సంస్థల ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పంప్డ్ స్టోరేజ్, సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న లీజు ఒప్పందాలు, భూ సెటిల్మెంట్, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రక్రియలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సింగిల్ డెస్క్ విధానం కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందగా, వాటిలో 7 దరఖాస్తులకు ఇప్పటికే సంబంధిత శాఖల ద్వారా అనుమతులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన నాలుగు దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ సబ్సిడీ, పన్ను రాయితీలు తదితర పథకాల కింద జిల్లాలోని ఉత్పాదక, సేవారంగాలకు చెందిన ఎనిమిది యూనిట్లకు రూ.72.28 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థల ప్రతినిధులు, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘురాం, లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డీఎం) అయ్యప్పరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బండి మెట్ట వీధిలోఘనంగా గంగమ్మ జాతర --



కర్నూలు,శివసూర్య, జూలై 21:కర్నూల్ నగరంలోని బండి మెట్ట వీధిలో గంగమ్మ జాతర ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ జాతర కార్యక్రమంలో కుల పెద్దలు మరియు సంఘ నాయకులు విశేషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాుజ మదిలేటి గారు, తుంగ రమేష్ గారు, స్టోర్ శ్రీనివాసులు గారు, అలాగే ఆంధ్రప్రదేశ్ బెస్త అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ౨+ రమేష్ బాబు గారు హాజరయ్యారు.కర్నూల్ సిటీ బెస్త తెలుగు గంగపుత్ర సంక్షేమ సంఘం తరఫున గౌరవ సలహాదారులు రామయ్య గారు పాల్గొన్నారు. అదేవిధంగా సంఘ నాయకులు బెస్త జలగరి వెంకటేశ్వర్లు గారు, వేటపాలెం శ్రీనివాసులు గారు, గవర్నమెంట్ ప్రెస్ శ్రీనివాసులు గారు, ఎల్లా కృష్ణ గారు (ఇందిరాగాంధీ నగర్), టి.ఎన్.ఆర్ గారు, శీలం రవి గారు తదితరులు పాల్గొన్నారు.బండి మెట్ట వీధి ప్రాంత నాయకులు నారాయణ, మల్లికార్జున, మధు, నాగరాజు, వీరశేఖర్, సురేష్, గోపీనాథ్, వెంకటేష్, నాగరాజు తదితరులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.ఈ జాతరలో పోతురాజు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి అలంకరణలో స్త్రీలు కోలాటం ఆడుతూ, ఆటపాటలతో జాతరను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. బండి మెట్ట వీధి ప్రజలు మరియు బెస్త కులస్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల పునర్నిణా ప్రారంభోత్సవ కార్యక్రమం.



కర్నూలు,శివసూర్య, జూలై 21: స్థానిక సెయింట్ మేరీస్ కళాశాల యందు మంగళవారం రోజున కళాశాల పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతి అతిథిగా కర్నూలు మేత్రాసన మరియు కళాశాల చైర్మన్ డా. గోరంట్ల జాహ్నస్ ముందుగా



కళాశాల గేటును రిబ్బన్ కత్తిరించి కళాశాలను ప్రారంభియారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీస్ , ప్రతి తరగతి గదిని స్వయంగా ఆవిష్కరించి ప్రారంభించారు. ఆ తరువాత కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలోని విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని తెలిపారు. కళాశాల కోసం అహర్నిశలు కృషి చేసే ఆధ్యాపకులను ను మనం గౌరవించుకోవాలని తెలియజేశారు. కొత్తగా రూపొందించిన కళాశాల లోగోను ఆవిష్కరించారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంస పత్రాలు మెడల్స్ అందజేశారు. తదనంతరం ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యమాక్రమాలతో పిల్లలు సందడి చేశారు.ఈ కార్యక్రరుంలో కళాశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ , కళాశాల ప్రిన్సిపల్ ఆంటోనీ రాజ్ , వైస్ ప్రిన్సిపల్ బాబయ్య , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సెల్వరాజ్ అధ్యాపకులు పాళన్నారు.

## గోవింద్ గౌడ్ సహకారంతో... నెరణికి గ్రామానికి ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి సరఫరా..!

గోవింద్ గౌడ్ గారికి రుణపడి ఉంటామన్న గ్రామ ప్రజలు




హొళగుంద శివ సూర్య న్యూస్ జూలై 21 : మండలం పరిధిలోని నెరణికి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాట్సాప్ ద్వారా సమాచారం అందిన వెంటనే, ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఆలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఈబీజీ గోవింద్ గౌడ్ గారు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈరోజే రెండు తాగునీటి ట్యాంకర్లను గ్రామానికి పంపించి, గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణ చర్యలు చేపట్టారు.ఈ సేవా కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ యువనాయకులు శ్రీ ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారు కూడా పాల్గొని గ్రామ ప్రజలకు అండగా నిలిచారు.ప్రజల కష్టమే తన కష్టం, ప్రజల సమస్యే తన బాధ్యత అనే భావంతో ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండే ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందిస్తూ నిజమైన ప్రజానాయకుడిగా మరోసారి తన సేవాభావాన్ని చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మాట్లాడుతూ, నెరణికి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆలూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి దృష్టికి వెంటనే తీసుకెళ్లామని తెలిపారు. గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఈ సమస్యకు త్వరలోనే పూర్తి స్థాయి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా నెరణికి గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "ఒక వాట్సాప్ సమాచారం అందగానే వెంటనే స్పందించి తాగునీటి ట్యాంకర్లను పంపించిన ఈబీజీ గోవింద్ గౌడ్ గారికి, ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజల కోసం నిరంతరం ఇలాగే సేవ చేస్తూ ఉండాలని కోరుకుంటున్నాం" అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.';

## ఎంపీఈవోల సమస్యలు పురస్కరించండి మహాప్రభో..! ఏ,డి,ఏ చంగల్రాయుడుగారికి వినతి పత్రం అందజేత




ఆలూరు శివసూర్య న్యూస్:(జులై 21) వ్యవసాయ శాఖలో ఎంపీ ఈవోలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని సిఐటియు ఆధ్వ ర్యంలో ఆలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ చంగల్ రాయుడు గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సర్వీస్ పొడగింపు కొరకు రెన్యువల్ ఉత్తర్వులు జీవో మార్చి నెలలోనే రావడం జరుగుతుంది కానీ గత ఐదు ఆరు సంవత్సరాలుగా సర్వీస్ పొడుగు రెన్యువల్ జీవో ఆలస్యంగా ఉన్నప్పటికీ ఉద్యోగులు నిరంతరం నిధులు నిర్వహిస్తూనే ఉన్నాము కానీ ఈ సంవత్సరం జీవో ఇంత వరకు రాలేదు . దీనికి తోడు మార్చి నెల నుండి జీతాలు కూడా విధుల కొరతతో టెక్నికల్ ఆలస్యంతో మాకు అందలేదు.వ్యవసాయ శాఖలో సుమారుగా 12 సంవత్సరాలగా సేవలందిస్తున్న పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమని, సమాన పనికి సమాన వేతనం కింద 35000 అమలు చేయాలని, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, నాన్ శాంక్షన్ పోస్ట్ లనుండి శాంక్షన్ పోస్టుకు కన్వర్ట్ చేయాలని, హెల్త్ కార్డులు సదుపాయం కల్పించాలని ప్రమాద బీమా కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా సదుపాయం కల్పించాలని మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలని, సి ఎఫ్ ఎం ఎస్ ఐ డి ద్వారానే ప్రతి నెల జీతాలు అందజేయాలని వారు తదితర డిమాండ్లతో ధర్నా చేపట్టారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ను 24 వ తారీకు లోగా పూర్తి చేయాలి

పోలింగ్ స్టేషన్లలో మార్పులు చేర్పులు ఉంటాయి

పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు శివసూర్య,జూలై 21 :- పాణ్యం శాసనసభ కు చెందిన ఎస్ఐఆర్ ప్రక్రియ ను 24వ తారీఖు లోపల పూర్తి చేయాలని మరియు పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ ఉంటుందని పాణ్యం శాసనసభ రాజకీయ పార్టీల ప్రతినిధులకు పాణ్యం ఈఆర్వో /జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.



మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాణ్యం ఈఆర్వో మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు పాణ్యం శాసనసభ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమ ప్రక్రియ మరియు ఎన్నికల కార్యకలాపాల పై రాజకీయ పార్టీ ల ప్రతినిధులు మరియు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ/జె సి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా దాదాపు 3లక్షల 35 వేలు ఎన్యుమరేషన్ ఫారం లు ఓటర్లకు అందజేయడం జరిగిందని వాటిలో కొన్ని వెనుకకు రాలేదని , 2002 ఎన్నికల ఓటర్ లిస్టులతో సరిపోల్చుకున్న తర్వాత ఆబ్సెంట్,షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ లను గుర్తించడం జరిగిందని వాటిని బిఎల్ఓ ల పరిధిలో వారికి లిస్ట్ ఇవ్వడం జరిగిందని వాటిని రాజకీయ పార్టీలు వెరిఫై చేసుకోవలసిందిగా కోరారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే 24 తారీఖు లోగా నివృత్తి చేసుకొని ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్భంగా కల్లూరు ఏ ఈ ఆర్ ఓ /తాహసిల్దార్ ఆంజనేయులు సమావేశంలో వివరిస్తూ... కల్లూరు మండలంలో 10 పోలింగ్ స్టేషనులు మరియు ఓర్వకల్లు మండలంలో 4 పోలింగ్ స్టేషనుల ను ఓటర్లను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల ఇంకా 7 కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్ లు ఉన్నవని వాటిని మార్చవలసిందిగా , ఓటర్లకు దూరంగా పోలింగ్ స్టేషన్ లు కూడా ఉన్నవి అవి కూడా ఓటర్ లకు దగ్గర గా మార్చాలి అని రాజకీయ పార్టీలు పాణ్యం ఈఆర్వో ను కోరారు.ఈ సమావేశం లో ఏ.ఈ.ఆర్.ఓ /తాహసీల్దారులు కల్లూరు - ఆంజనేయులు , గడివేముల - వెంకటరమణ మరియు పాణ్యం - ప్రవీణ్ కుమార్, ఓర్వకల్ డిప్యూటీ తహసీల్దార్ షర్మిల , కల్లూరు ఏ ఎస్ ఓ ప్రతాప్ సాగర్, తెలుగు దేశం పార్టీ తరపున నాగేశ్వర రెడ్డి,జనసేన పార్టీ తరపున మంజునాథ్,వై.ఎస్.ఆర్. పార్టీ తరపున సురేష్, తరుపున సి పి ఎం రామకృష్ణ,సూరి మొదలగు వారు పాల్గొన్నారు.

## జగన్నాథుని రథయాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న

ఎమ్మెల్యే ఎంజీఆర్ -- ఒడిశా--ఆంధ్ర సరిహద్దు ప్రాంత ప్రజల ఐక్యతకు ప్రతీకగా జగన్నాథుని రథయాత్ర



మెళియాపుట్టి, శివ సూర్య జులై 21 : పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మంగళవారం జగన్నాథుని రథయాత్రలో పాల్గొన్నారు. వివరాలకు వెళితే ఒడిశా రాష్ట్రం--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతమైన పర్లాకిమిడి లో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవంలో పాల్గొని



స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు గౌరవప్రదంగా పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ....ఈ పవిత్ర రథయాత్రలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాతపట్నం, మెళియాపుట్టి మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బాలుర హాస్టల్ విద్యార్థులకు సామగ్రి పంపిణీ

శాసనసభ్యులు మామిడి గోవిందరావు

--- విద్యార్థులు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

--- ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు,స్పోర్ట్స్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 21: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు మంగళవారం 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించి మినిస్ట్రీ ఆఫ్



సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పాతపట్నం సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలురు హాస్టల్‌లోని విద్యార్థులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, స్పోర్ట్స్ డ్రెస్సులు, స్పోర్ట్స్ షూస్, స్పెక్టర్స్, ప్లేట్లు, కటోరాలు, గ్లాసులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...., విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, హాస్టల్ వార్డెన్, సామాజిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నూతన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 40 లక్షలు మంజూరు

---ఎమ్మెల్యే ఎంజీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



మెళియాపుట్టి, శివ సూర్య జులై 21: మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ నెంబర్ మామిడి గోవిందరావుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... గతంలో ఎంతోమంది నాయకులకు చూసాము గాని ప్రస్తుత ఎమ్మెల్యే ఎంజీఆర్ వంటి నాయకత్వం మరువలేనిదని ఈ సందర్భంగా అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, ఆపదలో ఉన్న వారికి ఆదుకునే వ్యక్తే కాకుండా అనునిత్యం దైవ సంకల్ప కార్యక్రమాలకు కూడా ఇటువంటి మహోన్నత మైనటువంటి హృదయంతో సహాయ సహకారాలు అందిస్తున్నందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో మరిన్ని పదవులు కల్పించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నంబాల వెంకటరావు, ఆలయ స్థలదాత పైల కూర్మారావు, గురుస్వామి తామాడ భాస్కరరావు, పైల శ్రీనివాసరావు,సయ్యద్ సిలార్, పొట్నూరు దామోదర్ రావు, కవిటీ రామస్వామి, నీలకంఠ స్వామి, పైల లక్ష్మీపతి, అంబలి దుర్యోధన, సంపతి రావు అప్పన్న, పతివాడ గంగాధర్, కనితి వేణుగోపాలరావు, పొట్నూరు రాజేష్, జమ్మన బైరాగి, వట్టికూల ప్రసాదరావు, కవిటి జోగారావు, ఎన్ని దుర్యోధన, పొట్నూరు చలపతిరావు, సంపత్ రావు మన్మధరావు, కదంబాల పైడిరాజు, కొర్ల ఖగేశ్వరరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాన్ని హత్యగా మార్చారు... ధర్మాన



శ్రీకాకుళం జిల్లా పలాస 1రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చారని వైఎస్ఆర్‌సీపీ నాయకులు ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం కలిసి పరామర్శించారు.ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాద ఘటనలో అప్పలరాజు కుమారుడిపై హత్య కేసు నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.సీదిరి అప్పలరాజుకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వ్యవహరిస్తోందని, ప్రమాద ఘటనను కావాలని హత్య కేసుగా మార్చడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు.

## కోవిడ్-19పై అప్రమత్తమైన ఆరోగ్యశాఖ అధికారులు



శ్రీకాకుళం జిల్లా పలాస21రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదవుతున్న సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి (రిమ్స్), టెక్కలి జిల్లా ఆసుపత్రితో పాటు జిల్లాలోని ఒక ఏరియా ఆసుపత్రి, 13 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మంగళవారం నాటికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. దీనిపై జిల్లా డీసీహెచ్ఎస్ (ఐజఎూ), డీఎంహెచ్ఓ (ఐవీఎూ) ప్రత్యేక సూచనలు జారీచేశారు.శ్రీకాకుళం రిమ్స్, టెక్కలి ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డుల ఏర్పాటు.13 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో (జఎజ) ఐసోలేషన్ సౌకర్యాలు.డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్‌ల నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు.

## శ్రీ శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వార్ల ఆషాడ మాస బోనాల పండుగ కార్యక్రమం



గోపాలపురం నియోజకవర్గ ప్రతినిధి జులై 21 ( ద్వారకా తిరుమల శివారులో ఉన్న శ్రీ శ్రీ కండిగలమ్మ పోతురాజు స్వామి వార్ల ఆషాడ మాస బోనాల పండుగ గురువారం మధ్యాహ్నం 1.00 గంటల నుండి ద్వారకా తిరుమల మండలం గుండుగోలను గ్రామం గంగానమ్మ వారి ఆలయం నుండి బయలుదేరి బోనాలు అమ్మవారికి సార కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ద్వారకాతిరుమల పరిసర గ్రామాల అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రత ఏర్పాట్లు అమ్మవారిని దర్శించే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలకకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలిపారు ప్రతి ఒక్కరు ఆషాడ మాసం బోనాల పండుగ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి అమ్మవారిని దర్శించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా ఆలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలియజేశారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయండి..ఎమ్మెల్యే అమిలినేని

### ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలసిన మున్సిపల్ కమీషనర్



కళ్యాణదుర్గం ఆర్టిఐ గోవిందు జులై 21కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం, డంప్ యార్డ్ తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగేలా చూడాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపల్ కమీషనర్ రామకృష్ణా రెడ్డికి తెలిపారు..కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా నియామకమైన రామకృష్ణా రెడ్డి నేడు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులతో కలసి శాలువాతో సన్మానించడం జరిగింది..

## కళ్యాణదుర్గం ప్రాంతంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నారు..ఎమ్మెల్యే అమిలినేని

### కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు..



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 21విద్యార్థులకు డొక్కాసీతమ్మ పేరుతో నాణ్యమైన భోజనం అందిస్తున్నాంక్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలిక్రీడలను ప్రోత్సహించేందుకు ఎస్సార్పీ ట్రస్ట్ నుంచి కలెక్టర్ కు 2 లక్షలు అందించనున్నాంనాకు ఓపిక ఉన్నంత వరకు విద్యార్థులకు అండగా ఉంటాప్రభుత్వ బడుల్లో నాణ్యమైన, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉన్నారు.అమరావతి ఛాంపియన్స్ నియోజకవర్గ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేనిపాలవాయి పాఠశాలను విద్యా నిలయంగా తీర్చిదిద్దుతాంఎంతమంది పిల్లలు చదువుతున్న వారి అందరికి రేపటి రోజు తల్లికివందనం 29నుంచి ప్రభుత్వ బడుల్లో 9, 10, ఇంటర్ విద్యార్థులకు సైకిళ్ళు అందిస్తాం కళ్యాణదుర్గం ప్రాంతంలో క్రీడల పట్ల చిత్తశుద్ధితో పాటు నాణ్యమైన క్రీడాకారులు ఉన్నారని వారికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో అమరావతి ఛాంపియన్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను అధికారులు, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లాంచనంగా ప్రారంభించారు..క్రీడాకారులతో కలసి వాలిబాల్, బాస్కెట్ బాల్ ఆడి వారిలో మరింత జోష్ నింపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని, అలాగే చదువుతో పాటు క్రీడల పట్ల కూడా విద్యార్థులను మొగ్గ చూపేలా వారికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు..20 ఏళ్లుగా విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామని, ఊపిరి ఉన్నంత వరకు కూడా విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని, త్వరలోనే జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ని కలసి ఎస్సార్పీ ట్రస్ట్ చైర్మన్ గా 2 లక్షల రూపాయలు అందిస్తానని, పాలవాయి పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని, అక్కడే ఒక హాస్టల్ కూడా నిర్మించి విద్యా నిలయంగా మారుస్తామని తెలిపారు..ఈ నెల 29 నుంచి గ్రామాలలోనే ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10, ఇంటర్ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళను స్వంత నిధులతో అందిస్తామని తెలియజేశారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 'ట్యూస్‌డే డ్రై డే' అవగాహన కార్యక్రమం



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 21: మెళియాపుట్టి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ట్యూస్‌డే డ్రై డే' కార్యక్రమంలో భాగంగా మంగళవారం



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ఆధ్వర్యంలో, ఎంఈవో ఎస్. దేవేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. వసతుల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం, వారానికి ఒకరోజు నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల యువత అధ్యక్షుడు బసవ పరమేశ్ రెడ్డి, ఏపీఓ రవి, ఏపీఎం త్రినాథమ్మ, పాఠశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## పిల్లలు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 21: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మంగళవారం నియోజకవర్గ స్థాయి "అమరావతి ఛాంపియన్‌షిప్ కప్--2026" క్రీడా పోటీలను కొరసవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం వంటి విలువలు క్రీడల ద్వారానే అలవడతాయని తెలియజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర,



జాతీయ స్థాయిలో అనేక అవకాశాలు లభిస్తాయని అన్నారు.రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆలోచనల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతేనని, గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి మరింత ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమినాయుకులు,మండల స్థాయి అధికారులు,విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, నాయకులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## : నేటి నుంచి శ్రీ గురుదత్త చరిత్ర పారాయణ ప్రారంభం

### -- డి.డి.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల శివసూర్య జూలై 21: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కొత్త దగ్గర నేటి నుంచి శ్రీ గురు ఓంకార పీఠం, శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో ప్రతిరోజూ శ్రీ గురుదత్త చరిత్ర పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని డి.డి.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురు చరిత్ర పారాయణం అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. గురు తత్వాన్ని ఆచరిస్తూ, భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఆధ్యాత్మిక చైతన్యం, మనశ్శాంతి మరియు ధార్మిక విలువల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొంటూ, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చక్రవర్తి చార్యులు కోరారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ హనుమాన్ చాలీసా



జోగులాంబ, శివసూర్య జూన్ 21 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## డి.డి.ఎన్. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చక్రవర్తి చార్యులకు పలు సంఘాల ఆత్మీయ ఘన సత్కారం



గద్వాల శివసూర్య జులై 21 : జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘంలో అర్చకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ సేవలందిస్తున్న చక్రవర్తి చార్యులు ఇటీవల డి.డి.ఎన్. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పలు సంఘాల నాయకులు, ప్రముఖులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులకు పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అర్చకుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ సత్కార కార్యక్రమంలో ఆంజనేయులు, శంకర్, వీరేష్, గోవిందరెడ్డి, వెంకట్రామయ్య, నాగరాజు, శేఖరయ్య స్వామి తదితరులు పాల్గొని చక్రవర్తి చార్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల హక్కులు, సంక్షేమం మరియు దేవాలయ అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తానని, ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరి సహకారం, ఆశీస్సులు అవసరమని కోరారు.

# పంచాయతీకి నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?.. సొంత ఆదాయం పెంచడంలో ఎందుకు వెనుకబాటు?




కౌతాళం, (ప్రతినిధి: జులై 21)గ్రామ పంచాయతీ అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వ నిధులపైనే ఆధారపడాల్సిన అవసరం లేదు. చట్టం ప్రకారం పంచాయతీలు తమ పరిధిలోని పన్నులు, ఫీజులు, అద్దెలు మరియు ఇతర వనరుల ద్వారా కూడా సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. అయితే అనేక గ్రామాల్లో ఈ ఆదాయ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పథకాల కింద నిధులు వస్తాయి. అదేవిధంగా ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు, దుకాణాలు లేదా పంచాయతీ భవనాల అద్దెలు, మార్కెట్ ఫీజులు, నీటి వినియోగ రుసుములు వంటి మార్గాల ద్వారా కూడా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ ఆదాయాన్ని పెంచేందుకు పంచాయతీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.అయితే కొన్ని చోట్ల పన్నుల వసూళ్లు సక్రమంగా జరగకపోవడం, పంచాయతీ ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చడంలో నిర్లక్ష్యం, బకాయిల వసూళ్లపై దృష్టి లేకపోవడం, ఖాళీగా ఉన్న పంచాయతీ స్థలాలు మరియు భవనాలను వినియోగించకపోవడం వంటి కారణాలతో సొంత ఆదాయం ఆశించిన స్థాయికి చేరడం లేదని స్థానికులు అంటున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతి గ్రామ పంచాయతీ ఏటా సొంత ఆదాయం పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పన్నుల వసూళ్లను పారదర్శకంగా నిర్వహించి, పంచాయతీ ఆస్తులను సమర్థంగా వినియోగిస్తే ప్రభుత్వ నిధులపై ఆధారపడే పరిస్థితి కొంతవరకు తగ్గే అవకాశం ఉంది.

### ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలు:

కౌతాళం పంచాయతీకి ఏడాదికి ఎంత సొంత ఆదాయం వస్తోంది?ఇంటి పన్ను, నీటి పన్ను, ఇతర బకాయిల వసూళ్లు ఎంత శాతం పూర్తయ్యాయి?పంచాయతీకి చెందిన దుకాణాలు, భవనాలు, ఖాళీ స్థలాల ద్వారా ఎంత ఆదాయం వస్తోంది?సొంత ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ఎందుకు చేపట్టలేదు పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు తగిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోతున్నారు?గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యేది కాదు. పంచాయతీ తనకు ఉన్న ఆదాయ వనరులను సమర్థంగా వినియోగించి, సొంత ఆదాయాన్ని పెంచితేనే గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం సాధ్యమవుతుంది. కౌతాళం పంచాయతీ కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఈ లక్షణాలు షుగర్?

## వ్యాధికి సంకేతాలు కావొచ్చు... జాగ్రత్త!

మారిన జీవన శైలితో చాలా మందిలో మధుమేహం సమస్య

మొదట్లో దీనిని గుర్తించలేక తీవ్ర అనారోగ్యాల బారినపడుతున్న ప్రజలు

కొన్ని లక్షణాలను గుర్తించి జాగ్రత్త పడాలని సూచిస్తున్న నిపుణులు




మారిన ఆహార అలవాట్లు, సరిగా నిద్ర లేకపోవడం, శరీరానికి వ్యాయామం లేకపోవడంతో చాలా మంది షుగర్ (మధుమేహం) బారిన పడుతున్నారు. ఇది సైలెంట్ కిల్లర్. పైకి కనబడకుండానే శరీరాన్ని గుల్ల చేసే మహమ్మారి. మధుమేహం ఉన్నవారికి తరచూ మూత్రం రావడం, ఎప్పుడూ దాహంగా అనిపిస్తుండటం వంటి కొన్ని లక్షణాలు ఉంటాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ మధుమేహానికి మరికొన్ని లక్షణాలు కూడా ఉంటాయని... వాటిని గమనిస్తే, ముందే జాగ్రత్త పడవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### చర్మంలో మార్పులు

మధుమేహం బారినపడిన వారి చర్మంలో మార్పులు వస్తాయి. చర్మంపై నల్లటి ప్యాచ్ లు ఏర్పడతాయి. ముఖ్యంగా చర్మం ముడత పడే భాగాలైన మెడ వెనుక, బాహుమూలాలు, జననేంద్రియాల వంటి చోట చర్మం నల్లగా, మందంగా, గరుకుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. తరచూ ఇన్ఫెక్షన్లు సోకుతుండటం రక్తంలో అధికంగా చక్కెర స్థాయులు ఉంటే... శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు దెబ్బతింటుంతతదని నిపుణులు చెబుతున్నారు. దీనితో మధుమేహం బారినపడినవారు తరచూ ఇన్ఫెక్షన్లకు లోనవుతుంటారు. ముఖ్యంగా మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, స్కిన్ ఇన్ఫెక్షన్లు వంటివి తరచూ వస్తుంటాయి. జలుబు కూడా త్వరగా వస్తుందని వివరిస్తున్నారు. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తుంటే... వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.




### చిగుళ్ల నుంచి రక్తం కారడం...

దంతాలు, చిగుళ్ల మధ్య సందు పెరగడం, చిగుళ్ల నుంచి తరచూ రక్తం కారడం, నోటి దుర్వాసన వంటివి 'పెరియోడాంటైటిస్' అనే వ్యాధి లక్షణాలు. మధుమేహం ఉన్నవారిలో ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారు వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

### కంటి చూపులో మార్పులు...

రక్తంలో షుగర్ స్థాయులు తరచూ హెచ్చుతగ్గులకు గురవుతుండటం వల్ల కంటి చూపులో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దృశ్యం మసకగా కనిపించడం, సరిగా ఫోకస్ చేయలేకపోవడం వంటివి అకస్మాత్తుగా మొదలవుతాయని సూచిస్తున్నారు. ఇలాంటప్పుడు నిర్లక్ష్యంగా ఉంటే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని... తగిన పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

### వినికిడిలో మార్పులు...

మధుమేహం, అధిక రక్తపోటు కారణంగా చెవి అంతర్భాగంలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఉన్నట్టుండి వినికిడికి సంబంధించిన మార్పులు తలెత్తుతాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ధ్వనులు సరిగా వినపడవని చెబుతున్నారు. మధుమేహానికి సంబంధించిన ఇతర లక్షణాలు కూడా ఉంటే... ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక స్థితిలో మార్పులు...

మధుమేహం కేవలం శారీరకంగానే కాదు మానసికంగా కూడా సమస్యలను తెస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తంలో షుగర్ స్థాయులు తరచూ మారిపోతుండటం వల్ల... ఉన్నట్టుండి మూడ్ మారిపోతుండటం (మూడ్ స్వింగ్), చిరాకు, కోపం, దేనిపైనా సరిగా దృష్టిపెట్టలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరిస్తున్నారు.

### తరచూ తిమ్మిర్లు రావడం...

చూడటానికి చిన్న సమస్యే అయినా తరచూ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, సూదులతో గుచ్చుతున్నట్టుగా ఇబ్బంది అనిపించడం కూడా మధుమేహం లక్షణాలేనని నిపుణులు చెబుతున్నారు.

### ఈ విషయం మాత్రం మరవొద్దు

పైన చెప్పినవన్నీ మధుమేహం లక్షణాలే అయినా... మరికొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు, వ్యాధుల కారణంగా కూడా తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఈ లక్షణాలు కనిపించగానే మధుమేహం అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. అలాగని ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, వైద్య పరీక్షలు చేయించుకుని సమస్యను గుర్తించాలని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

# రోజుకు అరగంట వ్యాయామంతో జ్ఞాపకశక్తి మెరుగు:

తాజా అధ్యయనంలో వెల్లడి

లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తల తాజా అధ్యయనం

50 నుంచి 83 ఏళ్ల వయసున్న 76 మందిపై అధ్యయనం

రోజుకు అరగంట వ్యాయాయం, ఆరు గంటల నిద్ర తర్వాత జ్ఞాపశక్తి మెరుగైనట్టు గుర్తింపు

ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో అధ్యయన వివరాలు



క్రమం తప్పకుండా చేసే వ్యాయామంతో ఒనగూరే ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతి రోజూ చేసే వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టైప్2 డయాబెటిస్ వంటివాటిని దూరంగా ఉంచుతుంది. శరీర బరువును కూడా అదుపులో పెట్టుకోవచ్చు. అయితే, కేవలం అరగంటపాటు వ్యాయామం .. బ్రిస్క్ వాకింగ్, సైక్లింగ్, డ్యాన్సింగ్ వంటివి చేయడం ద్వారా మధ్యవయసు వారు తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గంటల తరబడి వ్యాయామం తర్వాత వారి జ్ఞాపకశక్తి మెరుగవుతుందని గత అధ్యయనాలు చెప్పినప్పటికీ అది ఎంతకాలం అన్న విషయంలో స్పష్టత లేదు. తాజాగా 'ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. సగటున 50 నుంచి 83 ఏళ్ల మధ్య వయసున్న వారు మధ్యస్థం నుంచి కఠినమైన వ్యాయామం తర్వాత వారి మెదడు చురుకుదానాన్ని పొంది, జ్ఞాపకశక్తిలో గణనీయమైన మార్పును శాస్త్రవేత్తలు గుర్తించారు. తక్కువ సేపు కూర్చోవడం, ఆరుగంటలు, అంతకుమించి హాయిగా నిద్రపోవడం ద్వారా ఒక రోజుల్లా వారిలో జ్ఞాపకశక్తి మెరుగైనట్టు లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 76 మందిపై 8 రోజులపాటు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాన్ని వారు గుర్తించారు. రోజుకు అరగంటపాటు వ్యాయాయం, కంటి నిండా నిద్ర తర్వాత వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించగా మంచి స్కోరు సాధించినట్టు అధ్యయనకారులు తెలిపారు.




## సరైన పోషకాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నవారు ఎందరో...

ముఖ్యంగా స్త్రీలలో రక్త హీనత సమస్య మరింత ఎక్కువ

కొన్ని రకాల పళ్లను తరచూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందంటున్న నిపుణులు

మన ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం ఎక్కువైంది. పైగా ఆల్కాహాల్ వంటి అలవాట్లతో మనం తినే ఆహారం నుంచి పోషకాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. దానితో చాలా మందిలో ఐరన్ లోపం ఉంటోంది. ఇది రక్త హీనత సమస్యకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికం. రక్త హీనత కారణంగా శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అందువల్ల మనం తీసుకునే ఆహారంలో భాగంగా కొన్ని రకాల పళ్లను చేర్చుకుంటే... ఐరన్ లోపం నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలివిగో...

మల్బరి పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మాంసాహారం తీసుకోనివారికి ఇవి ఎక్కువ ప్రయోజనకరం. ప్రతి 100 గ్రాముల మల్బరి పళ్లలో 2.6 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. రైజిన్స్ (ఎండు ద్రాక్ష)లలో ప్రతి వంద గ్రాములకు 1.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోనూ చక్కెరలు ఎక్కువ. అయితే వీటి విషయంలో మధుమేహం వంటివి ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో 0.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో సహజ చక్కెరలు ఎక్కువ. ఉదయం పూట స్నాక్స్ గా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ తోనూ ఐరన్ బాగానే అందుతుంది. ప్రతి వందగ్రాములకు 0.5 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఐరన్ ఎక్కువే. ప్రతి 100 గ్రాముల వాటర్ మెలన్ లో 0.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పైగా శరీరానికి అదనపు పోషకాలు కూడా అందుతాయి. ప్రతి వంద గ్రాముల దానిమ్మ గింజల్లో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అంతేకాదు విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువ. ఇవి శరీరం ఐరన్ ను బాగా సంగ్రహించేందుకు తోడ్పడుతాయి. కివీ పళ్లలోనూ ప్రతి వంద గ్రాములకు 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో విటమిన్ సీ చాలా ఎక్కువ. అంజీర్ (ఫిగ్స్)లో ప్రతి వంద గ్రాములకు 0.2 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోని ఫైబర్, ఇతర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఇదే ఎండబెట్టిన అంజీర్ లో ఐరన్ మరింత ఎక్కువగా లభిస్తుంది. ఎండబెట్టిన (డ్రై) ఆప్రికాట్స్ లో ప్రతి వంద గ్రాములకు 2.7 గ్రాముల ఐరన్ లభిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఐరన్ శరీరానికి బాగా అందేలా తోడ్పడతాయి.




## మారిన జీవన శైలితో చాలా మందిలో ఊబకాయం సమస్య

ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ పేరుకుపోతున్న కొవ్వుతో ఇబ్బందులు

కొన్ని రకాల పళ్లలోని పోషకాలు, రసాయన సమ్మేళనాలతో ఆ కొవ్వు కరుగుతుందంటున్న ఆరోగ్య నిపుణులు

డైటింగ్, వ్యాయామంతోపాటు వీటిని అదనంగా చేర్చుకుంటేనే ప్రయోజనమని స్పష్టీకరణ

మారిన జీవన శైలితో చాలా మంది బరువు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా పొట్టచుట్టూ, నడుము వద్ద కొవ్వు పేరుకుపోతోంది. ఊబకాయం ముసురుకుంటోంది. అలాంటివారు బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మొత్తంగా బరువు తగ్గినా... పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు (బెల్లీ ఫ్యాట్) తగ్గడం మాత్రం కష్టమే. అయితే కొన్ని రకాల పళ్లను రోజూ మన ఆహారంలో చేర్చుకుంటే... బెల్లీ ఫ్యాట్ ను కరిగించడానికి తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తంగా బరువు తగ్గడానికి కూడా వీలవుతుందని సూచిస్తున్నారు. అయితే డైటింగ్, వ్యాయామంతోపాటు అదనంగా ఈ పళ్లను తీసుకుంటేనే ప్రయోజనమని... వాటిని మానేస్తే లాభం ఉండదని స్పష్టం చేస్తున్నారు.

బెర్రీ జాతికి చెందిన పళ్లు... దానిమ్మ

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప బెర్రీలు వంటి బెర్రీ జాతికి చెందిన పళ్లలో, దానిమ్మ పళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఎక్కువ. ఇవి జీర్ణవ్యవస్థను సరిదిద్దుతాయి. కొవ్వు తగ్గే ప్రక్రియను వేగవంతం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు వాటి గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువని వివరిస్తున్నారు. ఇక దానిమ్మలోని పాలీఫెనాల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తాయని చెబుతున్నారు.



### యాపిల్స్...

యాపిల్స్ లో ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉంటాయని.. దీనితో కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుందని, శరీరానికి శక్తి తక్కువగా అందుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ప్రత్యేకమైన ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గించి, ఆకలిని నివారిస్తుందని వివరిస్తున్నారు.

### అవకాడోలు...

వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ఇతర రసాయన సమ్మేళనాలు శరీరంలో ఇన్ ఫ్లమేషన్‌ను తగ్గించి, కొవ్వులను కరిగించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### నారింజ పళ్లు...

వీటిలో కేలరీలు తక్కువ, విటమిన్ సీ చాలా ఎక్కువని... శరీరంలో జీవక్రియలను వేగవంతం చేసి కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పళ్లలో అధికంగా ఉండే ఫైబర్... కడుపు నిండుగా ఉన్న భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుందని వివరిస్తున్నారు. బొప్పాయిలోని పాపైన్ అనే ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థను సరిదిద్ది, పొట్టచుట్టూ ఉన్న కొవ్వును తగ్గించేందుకు దోహదపడుతుందని వివరిస్తున్నారు.

దబ్బపండు (గ్రేప్ ఫ్రూట్)లో ఉండే ఎంజైమ్ లు శరీరంలో షుగర్ స్థాయులు, ఇన్సులిన్ విడుదలను నియంత్రిస్తాయని.. కొవ్వు కరిగేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఉండే అర్జినైన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని వివరిస్తున్నారు. పైనాపిల్ లో ఉండే బ్రమెలీన్ ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చి, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుందని... కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

శివసూర్య
బుధవారం - 22- జూలై - 2026

# 2 గంటలకో స్కామ్ మెసేజ్

## సందేశం, మెయిల్, సోషల్ మీడియా రూపంలో రాక
## లింక్ లేకుండా మెసేజ్‌లతో వల వేస్తున్న నేరగాళ్లు
## బాధితులను మళ్లీ లక్ష్యంగా చేసుకుంటున్న స్కామర్స్



ఆన్‌లైన్ వినియోగం విపరీతంగా పెరుగుతుండడంతో డిజిటల్ మోసాలు ఆందోళనకర స్థాయిలో అధికమవుతున్నాయి. నమ్మదగిన సందేశాలు, డీప్‌ఫేక్ వాయిస్, క్యూఆర్ కోడ్స్‌తో సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారు. తమను మోసగాళ్లు లక్ష్యంగా చేసుకున్న విషయం అత్యధికులు గ్రహించడం లేదు. నష్టం జరిగాకే తాము మోసపోయినట్టు గుర్తిస్తున్నారు. కొత్త నంబర్లు, మెసేజ్‌ల ద్వారా మొబైల్‌కు వచ్చే లింక్స్‌ను తెరవకూడదని ఆర్‌బీఐ, బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు హెచ్చరిస్తున్నా, నేరాల సంఖ్య తగ్గడం లేదు.

రోజుకు సగటున 13 మెసేజ్‌లు..: సందేశం, ఈ--మెయిల్ రూపంలో, సోషల్ మీడియా యాప్స్‌లో సగటున రోజుకు 13 మోసపూరిత (స్కామ్) మెసేజ్‌లను భారతీయులు అందుకుంటున్నారు. అంటే రెండు గంటలకో స్కామ్ సందేశం వస్తోందన్న మాట. ఆన్‌లైన్‌లో ఏది నిజమైనదో, ఏది నకిలీదో తెలుసుకోవడానికి సగటున ఒక్కో వ్యక్తి సంవత్సరానికి 102 గంటలు సమయం వెచ్చిస్తున్నారని ఆన్‌లైన్ ప్రొటెక్షన్ సేవలు అందిస్తున్న అంతర్జాతీయ దిగ్గజం మ్యాకఫీ '2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్'నివేదిక వెల్లడించింది. స్కామర్స్ కేవలం 30 నిమిషాలు లేదా అంతకంటే తక్కువ సమయంలోనే స్కామ్ పూర్తి చేస్తున్నారని తెలిపింది. బాధితులు సగటున రూ.93,915 నష్టపోయినట్టు వెల్లడించింది.

### లింక్ లేకుండానే..

డెలివరీ నోటీసులు, సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, బ్యాంక్ అలర్ట్ వంటి సందేశాలు కస్టమర్ల నమ్మకాన్ని పొందడానికి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే సాధారణ వ్యూహాలుగా మారాయి. కొత్త ఎత్తుగడ ఏమంటే అనుమానాస్పద సోషల్ మీడియా సందేశాలలో 20% ఎటువంటి లింక్ లేకుండా వస్తున్నాయి. 66% మంది వినియోగదారులు ఈ లింక్ రహిత సందేశాలకు స్పందించారు. స్కామర్ల ఉచ్చులో పడడానికి ఈ అంశం కూడా కారణమైంది. రోజుకు కనీసం నాలుగు డీప్‌ఫేక్ వీడియోలు తమకు ఎదురవుతున్నట్టు వినియోగదారులు చెబుతున్నారు. డీప్‌ఫేక్ వీడియోల్లో 65% ఇన్‌స్టాగ్రామ్ వేదికగా దర్శనమిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో ఒకరు వాయిస్--క్లోన్ స్కామ్‌ను ఎదుర్కొన్నారు. వాయిస్--క్లోన్ అంటే కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బ్యాంక్ లేదా ప్రభుత్వ అధికారుల గొంతును అనుకరిస్తూ చేసే వాయిస్ మెసేజ్ అన్నమాట.

### అధునాతన వ్యూహాలతో..

సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 70% మంది గత సంవత్సరం తమ సోషల్ మీడియా ఖాతాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన సందేశాలను తెరవడంలో ఏడాది క్రితం కంటే ఎక్కువ జాగ్రత్తగా ఉన్నామని 82% మంది చెప్పారు. అయినా, స్కామర్లు అధునాతన వ్యూహాల ద్వారా ఇటువంటి వినియోగదారులను కూడా బోల్తా కొట్టిస్తున్నారు. నెటిజన్లను నమ్మించేందుకు సైబర్ నేరగాళ్లు ఏఐ, అధునాతన డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తూ ఆర్‌బీఐ, బ్యాంకులు, ట్రాయ్, ఆధార్, ఇతర ప్రభుత్వ సంస్థల పేర్లతో సందేశాలను పంపడంతోపాటు సామాజిక మాధ్యమాలను విరివిగా వాడుతున్నారు.

### సర్వే గురించి..

**నివేదిక పేరు: మ్యాకఫీ 2026 స్టేట్ ఆఫ్ ద స్కామివర్స్**

**ఎందుకు: ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి నేరగాళ్ల వైఖరి, ప్రవర్తన, బాధితుల అనుభవాలను తెలుసుకోవడానికి**

**ఏఏ దేశాలు: భారత్, యూఎస్, ఆస్ట్రేలియా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్**

**ఎప్పుడు: 2025 నవంబర్‌లో సర్వే నిర్వహణ**

**ఎవరెవరు: 18 ఏళ్లు పైబడిన 7,592 మందిపై**

### విధానం: ఆన్‌లైన్ వేదికగా

**సర్వేలో పాల్గొన్న 87% మంది భారతీయులు తాము వ్యక్తిగతంగా ఆన్‌లైన్ స్కామ్‌ను అనుభవించామని చెబుతున్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా నష్టపోయినట్టు 51% మంది వెల్లడించారు.**

**ఒక స్కామర్ తన లక్ష్యాన్ని మోసం చేసి డబ్బు లేదా సమాచారాన్ని దొంగిలించడానికి పట్టిన సమయం కేవలం 5 నిమిషాలే.**


**ఒక సంవత్సరం క్రితం కంటే నేడు తమ వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో ఉందని 63% మంది నమ్ముతున్నారు.**

**స్కామ్ బాధితుల్లో 24% మందిని ఏడాదిలోపే సైబర్ నేరగాళ్లు మళ్లీ లక్ష్యంగా చేసుకున్నారు.**

**90% మంది మోసపూరిత క్యూఆర్ కోడ్ అందుకున్నారు. స్కాన్ చేయగానే ప్రమాదకర స్థాయికి 38% మంది చేరుకున్నారు.**

**డీప్‌ఫేక్ స్కామ్‌ను గుర్తిస్తామన్న నమ్మకం లేదని, తమను తాము రక్షించుకోలేమని మూడింట ఒక వంతుకుపైగా మంది తెలిపారు.**

# థైరాయిడ్ ఉన్నవారు బరువు తగ్గాలనుకుంటే ఈ సూచనలు పాటించడం తప్పనిసరి



థైరాయిడ్ తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిన పరిస్థితి నెలకొంది. మందులు వాడుతున్నప్పటికీ థైరాయిడ్ తో బాధపడే వారు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సిందే. వాటిల్లో అధిక బరువును తగ్గించుకోవడం కూడా ఒక్కటి. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి బరువు తగ్గడం అంత సులభమైన విషయం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా తక్కువ తినండి, ఎక్కువ కదలండి అనే ఫార్ములా అందరికీ పనిచేస్తుందని భావిస్తారు. కానీ హైపోథైరాయిడిజం ఉన్నవారిలో ఈ విధానం కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలు ఇస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఆహారం తీవ్రంగా తగ్గిస్తే, శరీరం దానిని ఒత్తిడిగా భావిస్తుంది. అప్పుడు శరీరం ఫ్యాట్‌ను కరిగించడం తగ్గించి సర్వైవల్ మోడ్ లోకి వెళుతుంది.

### హార్మోన్ల పనితీరుపై ప్రభావం..

ఈ పరిస్థితిలో శరీరంలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగుతాయి. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్‌ల పనితీరు మందగిస్తుంది. టీ4 హార్మోన్ నుంచి టీ3 హార్మోన్ గా మారే ప్రక్రియ తగ్గిపోతుంది. అదే సమయంలో రివర్స్ టీ3 అనే రూపం పెరిగి, ఫ్యాట్ బర్నింగ్ ప్రక్రియను అడ్డుకుంటుంది. ఫలితంగా మెటబాలిజం తగ్గిపోవడం, అలసట పెరగడం వంటి సమస్యలు కనిపిస్తాయి. దీంతో, తక్కువ తిన్నప్పటికీ బరువు తగ్గకపోవడం, మరింత నిరుత్సాహం కలగడం జరుగుతుంది. ఇది క్రమశిక్షణ లోపం కాదు, శరీర సమస్య అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అంటే, శరీరం బరువు తగ్గడాన్ని అడ్డుకోవడం కాదు, అది తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### సరైన పోషకాహారం తీసుకోవాలి..

ఈ సమస్యకు పరిష్కారం ఆహారం తగ్గించడం కాదు, సరైన పోషకాహారం తీసుకోవడమని కూడా వారు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్ సరిపడా తీసుకోవడం ద్వారా మెటబాలిజం మెరుగుపడుతుంది. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ (విటమిన్లు, ఖనిజాలు) హార్మోన్‌ల పనితీరుకు సహాయపడతాయి. ఇక ఒత్తిడిని నియంత్రించడం కూడా చాలా కీలకం. నిరంతరం ఒత్తిడిలో ఉంటే శరీరం సర్వైవల్ మోడ్ లోనే కొనసాగుతుంది. అందుకే సరైన ఆహారం, విశ్రాంతి, మానసిక సమతుల్యత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా థైరాయిడ్ సమస్య ఉన్నవారు త్వరగా ఫలితాలు ఇవ్వగల క్రాష్ డైట్స్‌కి దూరంగా ఉండాలి. శరీరాన్ని పోషించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. థైరాయిడ్‌కు ఆకలి కాదు, పోషణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# ఓపెన్ ఏఐ మరో షాక్.. ఇక స్మార్ట్ ఫోన్‌లకు చెక్!





ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తన నూతన ఆవిష్కరణలతో ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా దూసుకుపోతోంది. ఇప్పటివరకూ సాఫ్ట్‌వేర్ వరకే పరిమితమైందనుకుంటున్న ఓపెన్ ఏఐ ఇ?ప్పుడు హార్డ్‌వేర్ రంగంలోకీ గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. 'డైమ్' అనే కోడ్ నేమ్‌తో కంపెనీ తన మొట్టమొదటి హార్డ్‌వేర్ ఉత్పత్తిగా ఏఐ ఆధారిత ఇయర్‌బడ్స్‌ను తీసుకురానున్నట్లు 'మింట్'తన కథనంలో పేర్కొంది. 'డైమ్' ఇయర్ బడ్స్ కేవలం సంగీతం వినడానికే పరిమితం కాకుండా, వాయిస్ కమాండ్స్ ద్వారా ఏఐ మోడళ్లను నియంత్రించేలా, హ్యాండ్స్-ఫ్రీ అసిస్టెన్స్‌ను అందించేలా రూపొందించారు. ఈ ఏడాది చివరిలో వీటిని ప్రపంచానికి పరిచయం చేసి, 2027 ప్రారంభంలో మార్కెట్లోకి వీటిని విడుదల చేసే అవకాశం ఉంది. 'స్మార్ట్ పికాచు' అందించిన సమాచారం ప్రకారం చైనాలో ఇటీవల దాఖలైన ఒక పేటెంట్ ఫైలింగ్‌లో 'డైమ్' అనే పేరు వెలుగులోకి వచ్చింది. భారీ స్థాయిలో హార్డ్‌వేర్ పరికరాలను నేరుగా మార్కెట్లోకి తెచ్చే కంటే, వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ఇయర్‌బడ్స్ లాంటి సాధారణ పరికరంతో రంగప్రవేశం చేయాలని ఓపెన్ ఏఐ భావిస్తోంది. తక్కువ ఖర్చుతో సాంకేతిక ఇబ్బందులు లేకుండా హార్డ్‌వేర్ మార్కెట్‌ను చేజిక్కించుకోవడమే కంపెనీ వ్యూహమని తెలుస్తోంది. ఇవి వాయిస్ ఇంటరాక్షన్లపై దృష్టి సారిస్తూ, వినియోగదారులకు రియల్ టైమ్ ఏఐ సేవలను నేరుగా చెవి దగ్గరికే చేర్చనున్నాయి. గతంలో ఓపెన్ ఏఐ స్మార్ట్‌ఫోన్ తరహాలో ఉండే శక్తివంతమైన ఏఐ డివైజ్‌ను తీసుకువస్తుందనే ప్రచారం జరిగింది. అయితే హై బ్యాండ్‌విడ్త్ మెమరీ (హెచ్‌బీఎం)కొరత కారణంగా విడిభాగాల ధరలు విపరీతంగా పెరగడంతో ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం వాయిదా పడినట్లు సమాచారం. తయారీ వ్యయం కారణంగా కంపెనీ ప్రస్తుతానికి తన నిర్ణయాన్ని మార్చుకుని, 2026లో సరళమైన వెర్షన్ (డైమ్ ఇయర్‌బడ్స్)ను లాంచ్ చేయాలని నిశ్చయించుకుందని సమాచారం. ఓపెన్ ఏఐ చీఫ్ గ్లోబల్ అఫైర్స్ ఆఫీసర్ క్రిస్ లెహానే గతంలోనే కంపెనీ తొలి హార్డ్‌వేర్ ఉత్పత్తిపై పనిచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో దాని ఆకారం లేదా ఫీచర్ల గురించి ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ ఏడాదిలోనే ఆ పరికరాన్ని ఆవిష్కరిస్తామని ఆయన పేర్కొన్నప్పటికీ, లాంచ్ తేదీని వెల్లడించలేదు. ప్రస్తుతం 'డైమ్' బ్రాండింగ్‌తో వస్తున్న ఇయర్‌బడ్స్ వార్తలపై ఓపెన్ ఏఐ ఇంకా స్పందించాల్సి ఉంది. ఆపిల్ మాజీ డిజైన్ హెడ్ జోనీ ఐవ్ నేతృత్వంలో ఈ నూతన పరికరాలు రూపుదిద్దుకుంటున్నాయనే వార్తలు టెక్ ప్రపంచంలో సంచలనంగా మారాయి. కాగా డైమ్ ఇయర్‌బడ్స్ అందుబాటులోకి వస్తే, అవి స్మార్ట్ ఫోన్ల వినియోగానికి చెక్ పెట్టనున్నాయనే వాదన వినిపిస్తోంది.

# ఏఐ పెట్టుబడుల్లో భారత్ - 8

## అగ్రస్థానాల్లో అమెరికా, సింగపూర్
## వరల్డ్ ఎకనమిక్ ఫోరం తాజా నివేదిక
## 2035 నాటికి భారత జీడీపీకి ఏఐ ఊతం
## జీడీపీలోకి రానున్న రూ.50 లక్షల కోట్లు
## పీడబ్ల్యూసీ

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరోపక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది.

దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం.. 2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.



### అమెరికా, చైనా దూకుడు

2010--2024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటివరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.

### మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

### ఆర్థిక వ్యవస్థకూ ఊతం

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

**ఏఐ.. పెట్టుబడులు ఇంతింతై!**

| | దేశం | జీడీపీలో పెట్టుబడి శాతం |
|---|---|---|
| 1 | అమెరికా | 3.4 - 5.1 |
| 2 | సింగపూర్ | 3.1 - 4.6 |
| 3 | దక్షిణ కొరియా | 2.2 - 3.3 |
| 4 | చైనా | 1.7 - 2.6 |
| 5 | యూఏఈ | 1.5 - 2.3 |
| 6 | జపాన్ | 1.5 - 2.2 |
| 6 | కెనడా | 1.5 - 2.2 |
| 7 | యూకే | 1.4 - 2 |
| 8 | భారత్ | 1.2 - 1.8 |
| 9 | యూరప్ (యూకే మినహా) | 1.1 - 1.6 |
| 10 | బ్రెజిల్ | 0.7 - 1.1 |

ఆధారం: వరల్డ్ ఎకనమిక్ ఫోరం శ్వేతపత్రం

ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇప్పటివరకు మొత్తంగా రూ.55 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'భారీ డేటా సెంటర్ల' సంఖ్య 1,136 కాగా 2030 నాటికి ఇది 2,000 దాటొచ్చని అంచనా.

## తిరిగి వస్తామంటే వారిని చేర్చుకోను

## పార్టీ వీడిన నేతలకు మమత నో ఎంట్రీ బోర్డు

పార్టీ వీడిన నేతలను తిరిగి చేర్చుకోబోమని మమత స్పష్టీకరణ

బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఐక్యంగా పోరాడాలని పిలుపు

లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి పరిరక్షణకు ఇది అవసరమని వెల్లడి



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు 'ఇండియా' కూటమిలోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. కోల్‌కతాలో మంగళవారం ఓ కార్యక్రమంలో మమత బెనర్జీ మాట్లాడారు. లౌకికవాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కన పెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. "పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నాను. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నాను. ఎంత ఎక్కువ మంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం. ఆయా స్థానాలను యువ నాయకులతో భర్తీ చేస్తాను" అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

## బ్రిటన్‌లో నూతన శకం..

## తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్

నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు

కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు

వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందిన కనిష్క



బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మాంచెస్టర్‌లో జన్మించిన ఆమె తండ్రి దీపక్ నాండీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాగా, తల్లి బ్రిటన్ జాతీయురాలు. లీసా 2010 నుంచి విగాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## కేంద్రమంత్రికి రాజీనామా లేఖ రాయడం రాదేమో!

## మహువా మొయిత్రా ఎద్దేవా

నీట్ వివాదంపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై మహువా మొయిత్రా ఆగ్రహం

రాజీనామా లేఖ రాయడం రాదేమోనని ఎక్స్‌లో ఎద్దేవా

ఆర్ఎస్ఎస్ క్షమాపణ లేఖలు రాయడమే నేర్పిస్తుందంటూ ఘాటు వ్యాఖ్యలు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బహుశా రాజీనామా లేఖ రాయడం కూడా తెలియదేమోనంటూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీట్-యూజీ 2026 పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో, మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల నిరసనలు మిన్నంటుతున్న తరుణంలో ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బహుశా విద్యాశాఖ మంత్రికి రాజీనామా లేఖ ఎలా రాయాలో తెలియదేమో. ఆరెస్సెస్ కేవలం క్షమాపణ పిటిషన్లు రాయడం మాత్రమే నేర్పిస్తుంది" అని మహువా మొయిత్రా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కేంద్ర మంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, కార్యకర్తలు తమ ఆందోళనలను కొనసాగిస్తున్నారు. నీట్ పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించినప్పటికీ, విద్యార్థుల ఆగ్రహం చల్లారలేదు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇదే డిమాండ్‌తో చేపట్టిన నిరాహార దీక్ష నేటికి 24వ రోజుకు చేరుకుంది. సోమవారం నాడు నిరసనకారులు పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకుని లాఠీఛార్జి చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## ఇరాన్ అణు రహస్యం.. పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లు!

పికాక్స్ పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లను తరలించిన ఇరాన్

ఇజ్రాయెల్, అమెరికా దాడుల నుంచి రక్షణ కోసమే ఈ చర్య

గత ఏడాది దాడుల తర్వాత రహస్యంగా తరలింపు జరిగిందని

ఇజ్రాయెల్ నిఘా వర్గాల వెల్లడి

ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత రహస్యంగా కొనసాగిస్తోందని, వేల సంఖ్యలో యురేనియం శుద్ధి చేసే సెంట్రిఫ్యూజ్‌లను అత్యంత సురక్షితమైన భూగర్భ కేంద్రానికి తరలించిందని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు వెల్లడించాయి. నతాంజ్ అణు కేంద్రానికి దక్షిణంగా ఉన్న పికాక్స్ పర్వతం ప్రాంతంలో భూమి లోపల ఇరాన్ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అమెరికాకు ఇజ్రాయెల్ సమాచారం అందించింది. గత ఏడాది జూన్‌లో ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య 12 రోజుల పాటు చోటుచేసుకున్న ఉద్రిక్తతల అనంతరం ఈ తరలింపు ప్రక్రియ జరిగినట్లు తెలుస్తోంది. ఆ దాడుల్లో నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణు కేంద్రాలు దెబ్బతినడంతో, కీలక పరికరాలను కాపాడుకునేందుకు ఇరాన్ ఈ చర్యలు చేపట్టింది. ఈ అణు కేంద్రాల్లో యురేనియాన్ని యురేనియం హెక్సాఫ్లోరైడ్‌గా మార్చి, సెంట్రిఫ్యూజ్‌ల ద్వారా ఇరాన్ శుద్ధి చేసింది. అయితే అది ఇప్పటికీ వాయు రూపంలోనే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అణుబాంబు తయారీకి ఈ వాయువును లోహంగా మార్చాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇరాన్ వద్ద ప్రస్తుతం ఉన్నాయా అనే దానిపై స్పష్టత లేదు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో పార్కిన్సన్‌కు మందు

## జన్యు మార్పిడి చేసిన సూక్ష్మజీవిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త ఎడిన్‌బరో వర్సిటీ శాస్త్రవేత్తల ఆవిష్కరణ



రోజువారీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన ఔషధాలుగా మార్చటం సాధ్యమేనని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. 'వాడేసిన ప్లాస్టిక్ సీసాలు ఎందుకు పనికొస్తాయి... నేల, నీటిని కలుషితం చేయడానికి తప్ప'అని అనుకుంటూ ఉంటాం. కానీ, అది నిజం కాదు. పాత ప్లాస్టిక్ సీసాలను ఉపయోగించి అద్భుతమైన ఔషధం తయారు చేసే పద్ధతిని కనుగొన్నారు. ఇంగ్లండ్‌కు చెందిన ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వృద్ధుల వ్యాధుల్లో ఒకటైన పార్కిన్సన్‌కు చెక్ చెప్పే అద్భుత ఔషధాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రపంచంలో తొలిసారి తయారు చేశారు. నేచర్ సస్టయినబిలిటీ జర్నల్‌లో ఈ పరిశోధనా వ్యాసం ఇటీవల ప్రచురితమైంది. ప్లాస్టిక్ వ్యర్థాలు కేవలం పర్యావరణ భారం మాత్రమే కాదని, ప్లాస్టిక్ రసాయన నిర్మాణంలో బంధితమైన కార్బన్ అణువులను ఔషధాల తయారీకి వనరుగా వాడుకోవచ్చని పరిశోధకులు నిరూపించారు. జన్యుమారి?పడి చేసిన ఈ--కోలి సూక్ష్మక్రిమి ఈ కార్బన్‌ను మార్చగలదని పరిశోధకులు కనుగొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణంగా సీసాలు, ఆహార ప్యాకేజింగ్‌లో ఉపయోగించే పాలిథిలిన్ టెరెఫ్తాలేట్ (పీఈటీ)తో పార్కిన్సన్ వ్యాధి చికిత్సకు కీలకమైన లెవోడోపా మందును తయారు చేశారు. ప్రస్తుతం లెవోడోపా మందును ఉత్పత్తి చేసే ప్రక్రియ అనేక శిలాజ ఇంధన ఆధారిత రసాయన దశలపై ఆధారపడి ఉంటుంది. అధిక శక్తి వినియోగంతో కూడిన అధిక కార్బన్‌ను విడుదల చేసే ఖరీదైన ప్రక్రియ ఇది. ఈ సంప్రదాయ పద్ధతికి ప్రత్యామ్నాయంగా ప్లాస్టిక్ సీసాలతో మందులు తయారు చేయొచ్చని కనుగొన్నారు. అయితే ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ పరిశోధకులే ప్లాస్టిక్‌తో పారాసెటమాల్ ట్యాబ్లెట్లను తయారు చేసే పద్ధతిని గతంలో కనిపెట్టారు. కేవలం 24 గంటల్లోనే ఒక లీటరు పీఈటీ సీసాలోని 90% వరకు ప్లాస్టిక్‌ను పారాసెటమాల్‌గా మార్చారు. 500 ఎంజీ పారాసెటమాల్ మాత్రలు నాలుగు తయారు చేయటానికి ఇది సరిపోతుంది.

### పార్కిన్సన్ బాధితులు కోటి

వయోవృద్ధులకు వణుకు, కండరాలను బిగుతుగా మార్చేసే సమస్యలను కలిగించే జబ్బే పార్కిన్సన్. ప్రపంచవ్యాప్తంగా కోటిమంది దీని బారిన పడుతున్నారు. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలను నియంత్రిచడానికి లెవోడోపా అత్యంత ప్రభావవంతమైన ఔషధంగా మారింది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ ఈ జబ్బును నయం చేసే ఔషధాల అవసరమూ పెరుగుతోంది. దీంతో లెవోడోపాను ఉత్పత్తి చేయటానికి సుస్థిరమైన మార్గాలను కనుగొనటం అత్యంత అవశ్యకమైంది. ప్రయోగశాలలో సాధించిన ఈ అద్భుత ఆవిష్కరణ ఎంత ఉత్తేజకరమైనదైనా, పారిశ్రామిక స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలతో ఔషధాలు ఉత్పత్తి ప్రారంభించే దశకు రావటం రాత్రికి రాత్రే జరగదు. ఇంజనీర్లు తక్కువ ఖర్చుతో కూడిన తయారీ ప్రక్రియలను అభివృద్ధి చేయాలి. అలాగే ఉత్పత్తులు కఠినమైన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నియంత్రణ సంస్థలు సంతృప్తి చెందాలి. ఇందుకు చాలా కాలమే పడుతుంది. పెట్టుబడి భారీగానే అవసరమవుతుంది. శాస్త్రవేత్తలు, పరిశ్రమదారులు, విధాన రూపకర్తల మధ్య సన్నిహిత సమన్వయం అవసరం. ఏదేమైనా ఈ అద్భుత ఆవిష్కరణ సమీప భవిష్యత్‌లోనే ప్లాస్టిక్ వ్యర్థాలను ఔషధాలుగా మార్చే ఉత్పత్తి ప్రారంభ దశకు చేరుతుందని ఆశిద్దాం.

# ఎల్‌నినో హెచ్చరిక

ఈ ఏడాది వేసవి ఎండలు ఏప్రిల్‌లోనే ఠారెత్తించడానికి వాతావరణ మార్పులే హేతువుగా ప్రపంచ స్థాయి అధ్యయన సంస్థలు కుండబద్దలు కొడుతున్నాయి. ఈ వారం చివరిలో ప్రపంచంలో అధిక వేడిమి నమోదైన 20 పెద్ద నగరాల్లో 19 మన దేశంలోనే ఉండటం ద్వారా వాతావరణ మార్పులు ఇక్కడ ఎక్కువ ప్రభావం లచూపుతున్నట్లు అర్థమవుతుంది. ఈశాన్య, పశ్చిమ హిమాలయ ప్రాంతంలో మినహా తతిమ్మా దేశం మొత్తం 40- 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడిమి, వడగాలులు, ఉక్కపోతలతో ప్రజలు కుతకుత ఉడికిపోతున్నారు. తూర్పు, మధ్య పసిఫిక్ సముద్ర ఉపరితలం వేడెక్కి ఎల్‌నినో ఏర్పడుతున్నట్లు వాతావరణ సంస్థలు ముందు నుంచే హెచ్చరించాయి. ఏప్రిల్- జూలై మధ్య ఎల్‌నినో ఏర్పడి అక్టోబర్-ఫిబ్రవరి మధ్య బలపడనుంది. ఇంటర్నేషనల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ క్లైయిమెట్ అండ్ సొసైటీ ప్రకారం సంవత్సరం మధ్యలో ఎల్‌నినో ఏర్పడటానికి 70 శాతం అవకాశం ఉంది. ఇది మిగిలిన సంవత్సరం మొత్తం కొనసాగుతుంది. ఈ అంచనా మేరకు ఏడాది మొత్తం ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. 149 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ మెగా ఎల్‌నినో ప్రపంచంలో 4 శాతం జనాభాను తుడిచిపెట్టినట్లు చరిత్ర చెబుతోంది. వేడిమి కీలక ఆర్థిక రంగాలను దెబ్బతీస్తుందని గత అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ సంయుక్తంగా ప్రకటించిన అధ్యయనం ప్రకారం 2022లో నెలకొన్న తీవ్ర వేడిమితో దేశంలో ప్రధాన ఆహార పంట గోధుమ ఉత్పత్తి 9-34 శాతం తగ్గింది. ఆహారోత్పత్తులన్నింటిలోనూ ఇటువంటి ప్రభావమే కనిపించింది. ఇప్పటికి వెలువడిన వాతావరణ అంచనాలు వాస్తవరూపం దాలిస్తే, ముందు ముందు మరిన్ని సవాళ్లు



ఎదురవుతాయి. రానున్న ఖరీఫ్, రబీలో సాధారణ స్థాయి కంటే తక్కువగా రుతుపవనాల ప్రభావం ఉంటుందన్న సంకేతాలు, పంటల సాగు, దిగుబడులపై ప్రతికూల ప్రభావం కలిగిస్తాయి. యుద్ధం పశ్చిమాసియాలో సంక్షోభాన్ని తెచ్చిపెట్టింది. చమురు, గ్యాస్ కొరత నానాటికీ తీవ్రమవుతోంది. ఈ పరిస్థితులు ఎరువుల ఉత్పత్తి, సరఫరాకు ఆటంకంగా ఉండబోతున్నాయి. ఎరువుల ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మామూలు రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఎరువులకు కొరత ఏర్పడి రైతులు రోడ్డెక్కాల్సి వచ్చింది. ఎల్‌నినో, యుద్ధం సమస్యను ఇంకా తీవ్రం చేస్తాయనడానికి పెద్ద అధ్యయనాల అవసరం ఉండదు. ఒక్క వ్యవసాయ రంగమే కాదు ఇంధన రంగాన్నీ సునిశితంగా పరిశీలించాల్సిన అగత్యం ఉంది. గత వారం దేశంలో విద్యుత్ డిమాండ్ 256.1 గిగావాట్ల గరిష్ట స్థాయికి చేరింది. 2022 కరోనా మహమ్మారి అనంతరం ఇంధన డిమాండ్, ఎల్‌నినో ప్రభావంతో తీవ్రమయ్యే గ్రీష్మ తాపంతో కలిపి బొగ్గు సంక్షోభాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నది నిపుణుల సూచన. వడ గాలులు ఆహార భద్రత, ఆరోగ్యం, ఇంధన రంగాలను దెబ్బతీసేంత శక్తివంతమైనవి. ఆ ప్రభావాలు కచ్చితంగా దేశ ఆర్థిక పురోగతిని తగ్గిస్తాయి. వికసిత భారత్ వెలుగులో రాబోయే ఐదేళ్లకూ దేశ ఆర్థిక వృద్ధి ఏడాదికి కనీసం పది శాతం ఉండాలని మోడీ ప్రభుత్వం ఊహలకు పోతుండగా, మామూలు పరిస్థితుల్లోనే అంత సీన్ లేదని, 6-7 శాతం లోపేనని పలు రేటింగ్ సంస్థలు పదే పదే నొక్కివక్కాణిస్తున్నాయి. ఎల్‌నినో, పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితులు తోడైతే మన ఆర్థిక వృద్ధి ఇంకా తగ్గుతుంది. జిడిపి గణాంకాలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ఎల్‌నినో, యుద్ధం పరిస్థితులను ఎదుర్కోడానికి పక్కా కార్యాచరణతో ముందుకు రావాలి. ఆహార సరఫరాకు పటిష్ట ప్రణాళికలు రచించాలి. రాష్ట్రాలను ఆ దిశగా సన్నద్ధం కావించి అత్యవసరంగా నిధులివ్వాలి. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఉంటుందని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారే తప్ప, సన్నద్ధతపై అంతగా పట్టించుకోలేదని క్షేత్ర స్థాయి పరిస్థితులు తెలుపుతున్నాయి. కేంద్రంపై ఒత్తిడి చేసి తగిన నిధులు సాధించి ప్రజల బతుకులకు రక్షణ కల్పించి భరోసా నింపాలి.

# స్వయంకృతం...

ఏ తుపాకీ కంపెనీల లాభాల కోసం అమెరికా అధ్యక్షుడు పరితపిస్తున్నాడో... ఆ తుపాకీ తూటాలే ఆయనను వెంటాడుతున్నాయి. సరదాగా సాగాల్సిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ భయాందోళనల మధ్య అమెరికా అగ్రనాయకత్వం పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడటం స్వయంకృతం. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. విధానాలను, వ్యక్తిత్వాన్ని వ్యతిరేకించవచ్చు. వారి ప్రవర్తనతో విభేధించవచ్చు. అంతమాత్రాన హత్యాయత్నానికి పాల్పడటం ఏమాత్రం సరికాదు. అదే సమయంలో ప్రజలను విభజించే చర్యలు... సమాజానికి హానికరంగా పరిణమిస్తాయని పాలకులు గుర్తెరగాలి. ఈ ఘటన ప్రపంచ పోలీసుగా చెప్పుకునే అమెరికాలో భద్రతా లోపాల్ని ప్రపంచం ముందు చాటింది. ఇదే ప్రాంతంలో ఒకప్పుడు అప్పటి అధ్యక్షుడు రీగన్‌పై హత్యాయత్నం జరిగినా... భద్రతా దళాలు పాఠాలు నేర్చుకోలేదనేది స్పష్టం. మితవాదం సమాజాన్ని నిట్టనిలువునా చీలిస్తే... కొందరిలో విద్వేషం, మరికొందరిలో దురభిమానం పేట్రేగిపోతుందనడానికి ట్రంప్‌పై మూడోసారి హత్యాయత్నం నిదర్శనంగా నిలిచింది. కార్పొరేట్ అధిపతిగా లాభాల కోసం తప్ప ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయని ట్రంప్ పనితీరుపై ఆ దేశంలో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగిపోతోంది. 31 ఏళ్ల నాసాలో రీసెర్చ్ ఫెలో, టీచర్ ఆఫ్ ది మంత్ అవార్డు గ్రహీత కాలిఫోర్నియాలోని టోరెన్స్‌కు చెందిన కోల్ టోమాస్ అలెన్ వివేకాన్ని కోల్పోయి... ఈ దురాగతానికి పాల్పడ్డాడు. 'పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి.. అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను' అన్న నిందితుడి వ్యాఖ్యలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. ప్రజలంతా సమానమేనని, బానిస వ్యవస్థ ఉండకూడదని పరితపించిన లింకన్‌తో... యుద్ధాలను ఆపుతానంటూ ఆగని మారణహోమం సృష్టించిన తనను ట్రంప్ పోల్చుకోవడంపై ప్రపంచం నివ్వెరబోతోంది. పనిచేసే వాళ్లపైనే దాడి చేస్తారంటూ ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు బాల్ రూమ్ కట్టిస్తానంటే సుప్రీంకోర్టు ఆపేసిందని అదే కట్టించి ఉంటే దాడి జరిగేది కాదని చెప్పడం విడ్డూరం. అమెరికాకు గన్ కల్చర్ కొత్తకాదు. ఇప్పటివరకూ నలుగురు అమెరికా అధ్యక్షులు తుపాకీ గుళ్లకు ప్రాణాలు కోల్పోయారు. మరో పదిమందిపై హత్యాయత్నం జరిగింది. పలువురు ప్రముఖ నేతలు గత కొన్నేళ్లలో హత్యకు గురయ్యారు. అమెరికాలో ఆయుధాలు కలిగివుండే హక్కును పరిరక్షించడంలో ఇప్పటివరకూ పనిచేసిన అన్ని ప్రభుత్వాల కంటే ట్రంప్ ప్రభుత్వమే ముందుండటం గమనార్హం. 2000లో ఆయుధాలపై నిషేధానికి మద్దతు ఇచ్చిన ట్రంప్... 2016లో తనకు మద్దతుగా ఆయుధ లాబీ నిలవడంతో వైఖరి మార్చుకుని... వాటి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు. అందుబాటులో తుపాకులు ఉండటం, విచ్చలవిడిగా



మాదక ద్రవ్యాల వినియోగం కొందరిని విచక్షణ కోల్పోయేలా చేస్తోంది. అమెరికాలో ప్రమాదాలు, వ్యాధుల కంటే విశృంఖలంగా మోగుతున్న తుపాకుల వల్ల ప్రాణాలు కోల్పోతున్న వారే అధికంగా ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సర్వే ప్రకారం 2020లో 4,368 మంది, 2021లో 4,752 మంది చిన్నారులు తుపాకీ గుళ్లకు గురయ్యారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పార్కులు, హోటళ్లు... ఇలా తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ తుపాకుల మోత మోగుతున్నా వాటిని కట్టడి చేయకుండా ప్రోత్సహిస్తుండటమే విషాదం. మితవాద భావజాలం మనదేశంలోనైనా.. అమెరికాలోనైనా విద్వేషాలకు, వివాదాలకు కారణమయ్యేదే. మతతత్వాన్ని, సమాజాన్ని విభజించడాన్ని రాజకీయ సోపానాలుగా మలచుకుని, ఆ భావజాలాన్ని మరింతగా ట్రంప్ ప్రోత్సహించిన ఫలితమే ఇది. 2020లో ఓడిపోయాక అధికార బదిలీకి అంగీకరించకుండా అమెరికన్ కాంగ్రెస్ భవనంపైనే దాడికి తన అనుచరులను పురిగొల్పడం, పలు దేశాలను డెడ్ ఎకానమీలనడం, రాయబారులను, దేశాధినేతలను, పోప్‌ను, ఐక్యరాజ్యసమితిని ఇలా ఎందరినో తూలనాడటం, మతతత్వ పోకడలు.. ఇవన్నీ కొందరిలో అసహనాన్ని ప్రేరేపిస్తున్నాయి. ఇప్పటికైనా తుపాకీ చట్టాల్లో అవసరమైన మార్పులు చేసి వాటిని నియంత్రించాలి. రాజకీయ, ఆర్థిక, సామాజిక అసంతృప్తికి కారణమయ్యే చర్యలను విడనాడాలి. అప్పుడే హింసాకాండను నిలువరించగలం.

# వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో






రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.








## టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ




దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో




నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

## నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా!



బాలీవుడ్ లో అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం -రామాయణ్-. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణిక గాథపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్ నటిస్తుండటంతో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సెట్‌లో రణబీర్‌ను రాముడి గెటప్‌లో చూసిన నటి సురభి దాస్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న సురభి దాస్ షూటింగ్ సెట్‌లో రణబీర్ కపూర్‌ను చూసిన మొదటి క్షణాన్ని గుర్తు చేసుకున్నారు. రణబీర్ రాముడి గెటప్‌లో నడుచుకుంటూ వస్తుంటే ఒక్క క్షణం తాను తన కళ్ళను తానే నమ్మలేకపోయానని వెల్లడించారు. -నిజంగా ఆ శ్రీరాముడే సాక్షాత్తు భూమి మీదకు దిగి వచ్చాడా అన్నంత గొప్పగా రణబీర్ ఆహార్యం ఉందని మనసులో అనుకున్నాను. ఆయన కళ్ళలో ప్రశాంతత, గంభీరమైన రూపం చూసి తాను మంత్రముగ్ధురాలినయ్యానని పేర్కొన్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? రణబీర్ కపూర్ ఈ పాత్ర కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. కేవలం బాహ్యరూపం మాత్రమే కాకుండా? శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని ఆకళింపు చేసుకోవడానికి మాంసాహారాన్ని మానేసి, మద్యానికి దూరంగా ఉంటూ కఠినమైన నియమాలు పాటిస్తున్నారు. ఈ క్రమశిక్షణే ఆయన ముఖంలో ప్రత్యేకమైన తేజస్సును తీసుకువచ్చిందని, అది సెట్‌లోని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని సురభి వ్యాఖ్యానించారు. నటుడిగా రణబీర్ తనను తాను మలుచుకున్న తీరు అద్భుతమని ఆమె కొనియాడారు. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! దర్శకుడు నితేష్ తివారీ ఈ చిత్రంలోని ప్రతి పాత్రను, ప్రతి సన్నివేశాన్ని అత్యంత సహజంగా, భక్తిభావం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ , సెట్స్ పరంగా ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రామాయణ్ రూపొందుతోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో లీక్ అయిన కొన్ని ఫోటోలు రణబీర్ లుక్‌పై పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేయగా తాజాగా సురభి దాస్ చెప్పిన విషయాలు అభిమానుల్లో ఉత్కంఠను మరింత పెంచాయి. శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తోన్న ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. - ఇష్టమైన ఫ్లాట్ ను పైలెట్ కు అద్దెకు ఇచ్చిన హీరో! ఒక నటుడు తన పాత్రలో ఎంతగా లీనమైతే సెట్‌లోని తోటి నటీనటులు కూడా అంతటి ఆశ్చర్యానికి లోనవుతారో చెప్పడానికి సురభి దాస్ మాటలే నిదర్శనం. అలాగే సినిమాలో రణబీర్ కపూర్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ కూడా అద్భుతంగా పండనుందని సురభి దాస్ హింట్ ఇచ్చారు. వీరిద్దరూ ఆయా పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారని, సెట్‌లో వారి మధ్య జరిగే సంభాషణలు మరియు భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఒక సరికొత్త లోకానికి తీసుకెళ్తాయని

## అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట!

**ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా..**

**నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు.**



టాలీవుడ్‌లో -సీతారామం-, -హాయ్ నాన్న- వంటి సినిమాలతో పద్ధతిగా.. సున్నితంగా కనిపించే పాత్రలకే పరిమితమైన మృణాల్ ఠాకూర్‌ను భవిష్యత్తులో అత్యంత క్రూరమైన- తీవ్రమైన పాత్రలో చూపించబోతున్నట్లు ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ హింట్ ఇచ్చారు. మృణాల్ కోసం ఒక సరికొత్త.. అసాధారణమైన కథాంశం తన దగ్గర ఉందని ఈ నటిలోని నటనను మరో కోణంలో ఆవిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు సరదాగా --మృణాల్ కెరీర్‌ను అనురాగ్ మార్చేయబోతున్నారు-- అంటూ కామెంట్స్ చేస్తున్నారు.- రెండేళ్ల వరకూ కెప్టెన్ కుర్చీకి దూరంగా!ప్రస్తుతం అనురాగ్ కశ్యప్ కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా.. నటుడిగా కూడా దక్షిణాదిన బిజీగా మారుతున్నారు. ఇటీవల విడుదలైన -డెకాయిట్- చిత్రంలో అతడి రియలిస్టిక్ నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. దక్షిణాదిన ఆయన పోషించిన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. తెలుగులో కూడా ఆయనకు క్రేజ్ పెరుగుతుండటంతో టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టుల్లో ఆయన భాగం కాబోతున్నారని సమాచారం. ముఖ్యంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాల్లో అతడి విలక్షణమైన బాడీ లాంగ్వేజ్‌కు దర్శకులు ప్రాధాన్యతనిస్తున్నారు. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! దక్షిణాదిన తమిళ చిత్ర పరిశ్రమలో కూడా అనురాగ్ కశ్యప్ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే విజయ్ సేతుపతి -మహారాజా- వంటి చిత్రాల్లో విలన్‌గా మెప్పించిన ఆయన మరికొన్ని భారీ తమిళ సినిమాల్లో కీలక పాత్రలకు సంతకం చేశారు. అలాగే మలయాళ చిత్రాల్లోనూ ఆయన ప్రవేశం ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఒకవైపు బాలీవుడ్‌లో కల్ట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంటూనే మరోవైపు సౌత్ సినిమాల్లో నటుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను అద్భుతంగా కొనసాగిస్తున్నారు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి? ఇక మృణాల్ ఠాకూర్ కెరీర్ విషయానికి వస్తే... ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తెలుగులో నాని, విజయ్ దేవరకొండ వంటి హీరోలతో నటించిన తర్వాత ఇప్పుడు బాలీవుడ్ - సౌత్ మధ్య బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవల దేవగన్ సరసన నటించిన -సన్ ఆఫ్ సర్దార్ 2- కూడా విడుదలైంది. కొన్ని తమిళ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా.. నటనకు ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన పాత్రలను మృణాల్ ఎంచుకుంటోంది. - టెక్ గురూ సంచలనం: టాలీవుడ్ నిర్మాతలు భయపడుతున్నారు! మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత బిజీ దశలో ఉంది, ఆమె చేతిలో వైవిధ్యమైన హిందీ ప్రాజెక్టులు ఉన్నాయి. వరుణ్ ధావన్ సరసన డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -హై జవానీ తో ఇష్క్ హోనా హై- ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉండగా.. ఇందులో సరికొత్త గ్లామరస్ రోల్‌లో కనిపించబోతోంది. అలాగే ఎంతో కాలంగా నిరీక్షిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ -పూజా మేరీ జాన్- ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ఇందులో మృణాల్ టైటిల్ పాత్రను పోషిస్తోంది. వీటితో పాటు 2027లో విడుదలకు సిద్ధమవుతున్న -రాకా- అనే భారీ ప్రాజెక్టులో బన్నీతో కలిసి నటిస్తోంది. ఈ భారీ చిత్రాలు మృణాల్ ను గ్లామ్ బిజ్ లో మరింత సుస్థిరమైన స్థానంలో నిలబెడతాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అంతేకాదు... అనురాగ్ కశ్యప్ వంటి దర్శకుడు మృణాల్‌ను -బ్రూటల్-గా చూపిస్తానంటే తన కెరీర్‌లో అదొక మేలిమలుపు కావడం ఖాయం. ఒక క్లాసిక్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న మృణాల్..అనురాగ్ ప్రపంచంలో క్రూరమైన పాత్రలో ఎలా ఒదిగిపోతుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్తే వినోద రంగంలో అది మరో సంచలనమే అవుతుంది.



### ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో
## యానిమేషన్ బాహుబలి

భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి




రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంఛైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# సంక్రాంతికి సీనియర్ హీరోల మధ్య వార్!

### మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది.



2027 సంక్రాంతి సీజన్ రిలీజ్ డేట్లపై అప్పుడే కర్చీఫ్ వేయడం మొదలైంది. సినిమా ప్రారంభానికి ముందే సంక్రాంతి రిలీజ్ అంటూ పోస్టర్లు వేసి మరీ డేట్లు లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ హీరోలు కూడా ఎక్కడా తగ్గడం లేదనిపిస్తోంది. ఒకరికొకరు పోటీగా బరిలోకి దిగడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. మరోసారి సీనియర్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున దశాబ్దాల తర్వాత ఒకేసారి బాక్సాఫీస్ బరిలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నలుగురు దిగ్గజాలు తమ ప్రాజెక్టులతో పొంగల్ బెర్తులు ఖరారు చేసుకునే పనిలో ఉన్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. - నిజంగా రాముడే దిగొచ్చాడా అనుకున్నా! వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇద్దరి కలయికలో హ్యాట్రిక్ చిత్రమిది. ఎఫ్ 2, ఎఫ్ 3 వంటి విజయాల తర్వాత వస్తోన్న చిత్రమిది. ఇందులో కల్యాణ్ రామ్ కూడా ఓ హీరోగా నటిస్తుండటంతో మల్టీస్టారర్ గా మారింది.

ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే జనవరి 15ని విడుదల తేదీగా ప్రకటించారు. ఆరకంగా సంక్రాంతి రేసులో తాము ముందే ఉన్నామని సంకేతాలు ఇచ్చారు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ అనిల్ రావిపూడి మార్కు వినోదంతో ఈ చిత్రం రాబోతుండటం వెంకటేష్‌కు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. - అత్యంత క్రూరమైన మృణాల్‌ని చూపిస్తాడట! మెగాస్టార్ చిరంజీవి కూడా వాల్తేరు వీరయ్య సెంటిమెంట్‌ను రిపీట్ చేసేందుకు సిద్ధమయ్యారు. బాబి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తోన్న కొత్త సినిమాను సంక్రాంతి కానుకగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు పట్టుదలతో ఉన్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా సంక్రాంతి విజేతగా నిలవడంతో, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందని మెగా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

మాస్ ఎలిమెంట్లతో కూడిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించడం ఖాయం చెప్పొచ్చు. - ఆలస్యమవుతున్న సర్దార్ 2 రిలీజ్ లేట్.. అసలు కారణం ఏమిటి మరోవైపు నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ కూడా సంక్రాంతి రేసులోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరి గత చిత్రం వీరసింహారెడ్డి సంక్రాంతికి విడుదలై బాలయ్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. దీంతో మరోసారి అదే మాస్ కాంబో రిపీట్ అవుతుండటంతో థియేటర్ల వద్ద పోటీ రసవత్తరంగా మారనుంది. బాలయ్య మార్కు డైలాగులు, గోపీచంద్ టేకింగ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి. స

అలాగే కింగ్ నాగార్జున కూడా సరైన కథతో రేసులో నిలుస్తున్నారు. 101వ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. ఇలా ఈ సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద నలుగురు సీనియర్ల మధ్య క్లాష్ ఆఫ్ ది టైటాన్స్ తప్పదనిపిస్తుంది ఒకే సీజన్‌లో నలుగురు సీనియర్ హీరోలు రావడం వల్ల బాక్సాఫీస్ వద్ద వసూళ్లు బాగానే ఉంటాయి. కానీ థియేటర్ల సర్దుబాటు అనేది పెద్ద సవాలుగా మారుతుంది.

అభిమానుల మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగే పోటీ మరోస్థాయిలో ఉంటుంది. అభిమానుల మధ్య వైరాలకు ఇలాంటి పోటా పోటీ రిలీజ్ లు కల్పిస్తుంటాయి.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.